క్లుప్తంగా

సీఎం సభకు భారీగా తరలి రావాలి



మాట్లాడుతున్న లక్ష్మణ్‌నాయక్, నరసింహారావు

రఘునాథపాలెం: ఈనెల 18వ తేదీనవీపీపాలెంలో జరిగే బీఆర్‌ఎస్ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని ఆత్మ చైర్మన్ భూక్యా లక్ష్మణ్‌నాయక్, జిల్లా బీఆర్‌ఎస్ నాయకుడు మందడపు నరసింహారావు పేర్కొన్నారు. శనివారం జన సమీకరణ కోసం మండలంలోని మంచుకొండలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మంచుకొండ గ్రామం నుంచి 10 బస్సుల్లో జనాలు తరలించాలని, ఇందుకు ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్యా రాము నాయక్, మండల అధ్యక్షుడు వీరు నాయక్, మాధవరావు, ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ చెన్నూ లింగ చల్లగొండ్ల వెంకటేశ్వర్లు, చల్లగొండ్ల రమేష్, వార్డు సభ్యులు సైదులు, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

దిష్టి బొమ్మ దహనం



దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: దళిత న్యాయవాద దంపతులపై దాడిని నిరసిస్తూ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దమనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ.. న్యాయవాద దంపతులపై దాడిచేయడం హేయమైనచర్య అన్నారు. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయకుంటే బహుజన జేఏసీ కులాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు దాసరిశ్రీనివాస్, పెరుగు వెంకటరమణ, భద్రూనాయక్, సంజీవరావు, రెహమాన్,రవి, ప్రసాద్, రమ్య, సరోజిని, ఉపేంద్రనాయక్, నజీమా, మస్తాన్, వీరబాబు, సంపత్‌కుమార్, సంతోస్, వెంకటనారాయణ, సలీం ,శ్రీనివాసరెడ్డి, నారమళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

ఖమ్మంఅర్బన్: నగరంలోని 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు సల్వాది వెంకన్న సతీమణి సావిత్రి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. సావిత్రి మృతదేహాన్ని పలువురు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు జస్వంత్, అంజిరెడ్డి, తొట్టి కొమరయ్య, కిషన్ నాయక్,ఎడవల్లి బిక్షం, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'సంభాని' జన్మదిన వేడుకలు



ఖమ్మం సహకారనగర్: పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్/ తిరుమలాయపాలెం /కూసుమంచి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని జెడ్పీటీసీ చాంబర్‌లో జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కూసుమంచిలో పార్టీ నాయకుడు ఎండీ హఫీజుద్దీన్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్తా సీతారాములు, గోపాల్‌రావు, సమ్మయ్య, కనకరాజు, రామసహాయం అరవిందరెడ్డి, షేక్ కరీం, కిరణ్, వెంకటేశ్వర్లు, మంకెన వాసు, దాసోజు వెంకన్న, దాసరి వెంకన్న, బెల్లంకొండ ముత్తేశం, బండారుపల్లి శ్రీనివాస్, సంగయ్య, రామారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	వీరసింహారెడ్డి
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	వాల్తేరు వీరయ్య

- ఖమ్మంవ్యవసాయం



రంగవల్లులపై గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేస్తున్న మహిళ

జనులెల్లా భోగభాగ్యాలతో విలసిల్లాలని కోరే పండుగ భోగి. శనివారం సంక్రాంతి పండుగలో భాగంగా మొదటిరోజైనా భోగి వేడుకలను జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ విద్యాలయాలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అంగవరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజామునే లేచి కలాపు చట్టి రంగురంగుల ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలను పెట్టి అందంగా అలంకరించగా.. మరికొందరు భోగి మంటలు వేసి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం తలంటు స్నానం చేసి కొత్తబట్టలు ధరించి ఆలయాల్లో పూజలు చేశారు. అంతేకాక పిల్లలకు ఏ కీడు జరగకుండా శుభం కలగాలని కోరుతూ చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. యువతతో పాటు చిన్నారులు పతంగులు ఎగురవేత, ఉదయాన్నే గంగిరెద్దులతో డూడూ బసవన్నల రాకతో రోజంతా సందడి సందడిగా గడిచింది. పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించగా.. మరొకొన్ని ప్రాంతాల్లో పతంగులు పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల రాకతో పండగ వాతావరణం నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్



వైఎస్సార్ నగరలో చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదిస్తున్న పెద్దలు, తల్లిదండ్రులు

భోగి మంటలు.. అలరించిన రంగవల్లులు

వాడవాడలా భోగి వేడుకలు

- గంగిరెద్దులు, పతంగులతో పిల్లల సరదాలు
- జోరుగా రంగులవల్లి పోటీలు
- బంధుమిత్రుల రాకతో నెలకొన్న పండగ వాతావరణం



నేలకొండపల్లి: కోరట్లగూడెంలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు



ఖమ్మంలో గంగిరెద్దుకు ధాన్యం తినిపిస్తున్న దృశ్యం





ఖమ్మంగాంధీచౌక్: పిల్లలకు భోగి పండ్లు పోస్తున్న తల్లిదండ్రులు, పెద్దలు



ఖమ్మంఅర్బన్: టేకులపల్లిగోశాలలో.. భోగిపండ్లను సామూహికంగా పోస్తున్న దృశ్యం



నేలకొండపల్లి: అమ్మగూడెంలో.. సర్పంచ్ సతీష్ దంపతులు



ఖమ్మంమయూరిసెంటర్: 52వ డివిజన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ



ఖమ్మంగాంధీచౌక్: మోతేనగర్‌లో ఓ ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు



ఖమ్మం మామిళ్లగూడెం: 26వ డివిజన్‌లో భోగి మంటలు వేస్తున్న దృశ్యం



ఖమ్మంగాంధీచౌక్: గంగిరెద్దు వద్ద పిల్లల సరదాలు



ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్‌లో ఓ ఇంట్లో బొమ్మల కొలువు



ఖమ్మం మామిళ్లగూడెం: 35వ డివిజన్‌లోని గట్టయ్యసెంటర్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీజేపీ నాయకులు



ఖమ్మంఅర్బన్: బొమ్మ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు



నేలకొండపల్లి: అనంతనగర్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్ పుల్లమ్మ



ఖమ్మంరూరల్: ఏదులాపురంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం



తిరుమలాయపాలెం: ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఐద్వా నాయకులు

వైభవంగా గోదా శ్రీరంగనాథుల కల్యాణం

ధనుర్మాస వ్రతమహోత్సవాల్లో భాగంగా మండలాల్లోని పలు ఆలయాల్లో గోదారంగనాథుల కల్యాణ మహోత్సవం శనివారం వైభవోపేతంగా జరిపించారు. ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణ క్రతువు నిర్వహించగా.. పలువురు భక్తులు కల్యాణ మహోత్సవం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తుల రాకతో ఆలయాలన్నీ కళకళలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ లక్ష్మీరంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



నేలకొండపల్లి: శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



నేలకొండపల్లి: రామదాసు ధ్యాన మందిరంలో..



ఖమ్మంఅర్బన్: బాలాజీనగర్‌లోని అభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



ఖమ్మంఅర్బన్: టేకులపల్లిలోని శ్రీవేంకటేశ్వర గోశాలలో పూజలు



కూసుమంచి: జీళ్లచెరువులోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

'కంటి వెలుగు'ను వినియోగించుకోండి

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ రామ్మోహన్‌రావు పిలుపునిచ్చారు. శనివారం 36వ డివిజన్‌లో కార్పొరేటర్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు డివిజన్‌లో ఇంటింటికి తిరిగి కంటి వెలుగు కార్యక్రమంపై ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 19వ తేదీ నుంచి డివిజన్‌లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కంటి పరీక్షలు చేయించుకోదలచిన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు కూడా తీసుకురావాలని సూచించారు. 19వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు డీసీసీ బ్యాంక్ గాంధీ చౌక్‌లో, ఫిబ్రవరి 6 నుంచి 21వ తేదీ వరకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. డివిజన్ ప్రజలంతా కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగమణి, సూపర్‌వైజర్ భారతి తదితరులు పాల్గొన్నారు.



36వ డివిజన్‌లో ఆహ్వానపత్రం అందిస్తున్న సిబ్బంది

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, అజయ్‌కుమార్ తదితరులు

ఖమ్మం అర్బన్: తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ (డీఏఓ) అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 డైరీని శుక్రవారం రాత్రి నగరంలోని గొరిల్లా పార్క్‌లో రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి తన్నీరు హరీశ్‌రావు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆవిష్కరించారు. ఆవిష్కరించారు. అనంతరం మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అకౌంట్స్ అధికారుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో అకౌంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, గెజిటెడ్ అధికారుల సంఘం, ఆర్థికశాఖ వర్క్స్, అకౌంట్స్ కన్వీనర్ మహ్మద్ మొహియుద్దీన్, కార్యదర్శి రాధారమణారెడ్డి, నాయకులు శంకర్, రవీందర్, అనిల్, ఎంవీ రమణ, రవికుమార్, శంకర్, రాంబాబు, కాంతకుమారి, మౌనిక, యశోద తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ సంఘం క్యాలెండర్..



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

తెలంగాణ శెట్టి బలిజసంఘం ఖమ్మం జిల్లా కమిటీ నూతన ఏడాది క్యాలెండర్‌ను శనివారం సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు మరికుర్తి చంద్రప్రకాష్, సంఘం కార్యదర్శి గుబ్బల మోహన్‌రావు, కోశాధికారి కడలి నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు వాసం శెట్టి నారాయణమూర్తి, పిల్లి వెంకట శ్రీనివాస్, పాలిక, రాజేంద్ర ప్రసాద్, గుబ్బల రాము తదితరులు పాల్గొన్నారు.

'సీతారత్నం' సేవలు ప్రశంసనీయం

ఖమ్మంమయూరిసెంటర్: విద్యాభివృద్ధికి, సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. సమాజంలో ఆర్థిక ఇబ్బందులో బాధపడుతూ చదవలేని నిరుపేదలకు ఎంపిక చేసి వారి ఉన్నత చదువుల కోసం వేలాది రూపాయలు ఆర్థిక సాయం చేయడం స్ఫూర్తిదాయకం, అభినందించదగిన విషయమన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ట్రస్ట్ రూపొందించిన 2023 క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు.కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశ పుల్లయ్య, ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మీ, పరిశ లక్ష్మీరాజ్యం, ప్రధానోపాధ్యాయులు పరిశ రాంమోహన్ రావు, రాజశేఖర్, ఏనుగు వెంకటేశ్వరరావు, వై.మాధవరావు, మధు, మురళి, దోకుపర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న మంత్రి పువ్వాడ

దాడి కేసు నమోదు

నేలకొండపల్లి: భైరవునిపల్లికి చెందిన రామారావుపై దాడి కేసు నమోదైంది. పోలీసులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చెరువుమాధారం గ్రామానికి చెందిన పి.సైదులు అనే వ్యక్తిపై రామారావు ఈ నెల 11న దూషించడంతో పాటు దాడి చేశారు. దీంతో బాధితుడు పోలీసులు ఫిర్యాదు చేయగా పోలీసులు రామారావుపై కేసు నమోదు చేశారు.

22న మాదిగలకు సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఈ నెల 22న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ, మాదిగ ఉపకులాల వారికి సన్మానం చేయనున్నట్లు మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడి కరపత్రాలను ఆవిష్కరించారు. నతానియేలు, రాంబాబు, శోభరాణి, ఆనందరావు, నందిగామ జాని కృష్ణ పాల్గొన్నారు.

44 ఏళ్లనాటి స్మృతులు..



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాలలో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 44 ఏళ్ల క్రితం డిగ్రీ కాలేజీలో చదివిన (1976–79 బ్యాచ్) విద్యార్థులు న్యూ విజన్ విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మేళ నంలో నాటి స్మృతులను నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.